ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ జుట్టు జాహ్నవి, W/o శరత్ కుమార్, R/o. అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు 363, దీని యొక్క విస్తీర్ణం 250 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 496/2, అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ చల్ల భిక్షపతి, S/o శంకరయ్య, R/o. పెద్దూరు, సిరిసిల్ల పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన రేకుల ఇల్లు, దీని యొక్క H.No. 7-49/1/D మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం 273.17 చ.గజాలు, పెద్దూరు, సిరిసిల్ల పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED TEACHERS

jobs Apply Now!

★ **For Following positions,** Principals, Trained Graduate Teachers for All, Subjects: NUR to 10th, PET/SUPERVISORS. Krishnaveni Talent Schools, Vemulawada, Interview on 11-02-2024, Timings: 9 am to 1 pm. Cont: 9059819019, 9059092677.
NTK-000

ప్లాట్లు కొనబడును

★ **హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల,** రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ **త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా** మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE

★ **సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్** కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

CHANGE OF NAME

★ **I, SYED KHAMRUDDIN SARWAR, S/o.** Syed Sarwar, R/o. 1-2-182, Old Bazar, Karimnagar, TS. Changed My Name as SYED QHAMRUDDIN, S/o. Syed Sarwar.
NT-311609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

లక్కీ చాన్స్.. నేడే చూడండి

రికార్డు రూమ్‌లో ప్రచార క్యాసెట్లు రూపొందిస్తున్న సలీం

- మీ అభిమాన నటుడి సినిమా
- ఎల్లలుదాటిన సలీం వాయిస్
- సినిమా, వ్యాపారం, ఎన్నికల్లో ఆయన గళమే ప్రధానం
- వ్యాఖ్యాతగా ఐదు దశాబ్దాల ప్రస్థానం
- త్వరలోనే 'స్వర' స్వర్ణోత్సవం
- సర్వత్రా హర్షం

'లక్కీ చాన్స్. నేడే చూడండి. మీ అభిమాన నటుడి సినిమా'.. 'ఓటరు మహాశయులారా ఈ ఎన్నికల్లో ప్రజాసేవకుడిగా మీ ముందుకొస్తున్న అభ్యర్థినే గెలిపించండి'.. 'బంపర్ ఆఫర్.. ఒక్క షర్ట్ కొంటే మరొకటి ఫ్రీ' అని ఒకప్పుడు వీధుల్లో, వ్యాపార వాణిజ్య సముదాయాల వద్ద వినిపించిన వాయిస్ గుర్తుందా..? మన సిరిసిల్ల పట్టణానికి చెందిన సలీం వాయిస్ అది. తెలుగు, హిందీ, మరాఠీ భాషల్లో మంచి వ్యాఖ్యాతగా 5 దశాబ్దాలుగా సేవలందిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గళమది. ముఖ్యంగా వాణిజ్య, వ్యాపార ప్రచారాస్త్రాలుగా మారిన ఆయన స్వరం త్వరలోనే స్వర్ణోత్సవం జరుపుకొంటున్న వేళ 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనమిది.

– రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ)

సిరిసిల్ల పట్టణానికి చెందిన ఎండీ సలీంది పేద కుటుంబం. చిన్న టెంట్‌హౌస్ షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. ప్రముఖ గాయకుడు ఘంటసాల అంటే ఆయనకు బాల్యం నుంచే ఎనలేని అభిమానం. ఈ క్రమంలో తన షాప్‌లో ఓ గదిని రికార్డ్ రూంగా ఏర్పాటు చేసుకున్నాడు. తన 14ఏళ్ల వయసులో సినిమాల ప్రచారాన్ని ప్రారంభించాడు. కొత్త సినిమా రాగానే రిక్షాకు మైకు కట్టి 'నేడే చూడండి.. మీ అభిమాన నటుడు ఎన్టీ రామారావు నటించిన పాతాళాభైరవి. మన లక్ష్మీటాకీస్‌లో.. రోజు రెండు ఆటలు' అంటూ సలీం 1974లో తొలి సినిమా ప్రచార వ్యాఖ్యాతగా ఆరంగేట్రం చేశాడు. వాయిస్ బాగా ప్రాచుర్యం పొందడంతో వ్యాపార, వాణిజ్య రంగాలకు సంబంధించి ప్రకటనలు యజమాన్యాలు ఆయన స్వరంతోనే చేయించుకునేవి. సర్కస్, ఎగ్జిబిషన్, ఆలయాల్లో స్వామి వారి కైంకర్య సేవల వివరాలకూ ఆయన వాయిస్సే ఇచ్చేవారు. క్యాసెట్ల రూపంలో రికార్డు చేసి దినదినం ప్రసారం చేసుకునేవారు. నాటి రోజుల్లో అత్యంత ప్రజాధరణ పొందిన భాగ్యలక్ష్మి లక్కీ లాటరీ ఉమ్మడి ఆంధ్రపదేశ్ అంతటా విస్తృతంగా ప్రచారం జరిగింది సలీం స్వరమేనని చెప్పక తప్పదు. బీడీలు, సిగరెట్, పాన్‌మసాలా, టీవీలు, రేడియోలు, కరెంటు బిల్లులు, నల్లాబిల్లులు, 'ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి' అంటూ ఇలా ప్రతి ప్రచారంలో ఆయన స్వరమే తప్పసరిగా ఉండేది.

పార్టీలు ఏవైనా ప్రచార గళం ఒక్కటే..

ఎన్నికలు వచ్చాయంటే చాలు ప్రచారం వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు సలీం వద్దకు క్యూ కట్టేవారు. తమకు నచ్చిన ప్రకటనలకు ఆయనతో క్యాసెట్లు చేయించుకునేవారు. గుర్తు, పార్టీ, పోటీచేస్తున్న నియోజకవర్గం రాసి ఇస్తే చాలు, అందమైన భాషతో జనాన్ని ఆకట్టుకునేలా అద్భుతంగా తన ప్రచారం క్యాసెట్లు తయారు చేసి ఇచ్చేవాడు. సర్పంచ్ నుంచి మొదలు, వార్డు మెంబర్, ఎమ్మెల్యే, ఎంపీ ఏ ఎన్నికల ప్రచార ప్రకటనలైనా సలీం గళం ఉండి తీరేది. కేటీఆర్, కేసీఆర్‌లతో పాటు వందల సంఖ్యలో రాజకీయ నాయకుల ప్రచారానికి వినియోగించింది సలీం గళమే. ఒక్క తెలంగాణే కాదు కర్నాటక, ఆంధ్ర, మహారాష్ట్ర వాసులకు ఆయన గళం సుపరిచితమే. ఇలా తనదైన శైలిలో ప్రచార గళాన్ని వినిపిస్తున్న సలీంది 5 దశాబ్దాల ప్రస్థానం. అనేక అవార్డులు, రివార్డులు అందుకోవడమే కాకుండా సినీతారలు, రాజకీయ నాయకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. కంచుకంఠతో అందరినీ ఇట్టే ఆకుట్టుకునే సలీం స్వరం త్వరలో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోబోతున్నది.

రాజన్న ఆలయ గోపురాలు శుద్ధి

- 'మహా శివరాత్రి' జాతరకు క్షేత్రం ముస్తాబు

మహా శివరాత్రి ఉత్సవాలకు రాజన్న ఆలయం ముస్తాబవుతున్నది. మార్చి 8న జాతర నిర్వహించనుండగా, శనివారం ఆలయ గోపురాలతోపాటు, దేవాలయం విమాన గోపురాలను అగ్నిమాపకశాఖ సిబ్బంది సాయంతో శుద్ధి చేశారు. గోపురాలకు రంగులు వేయడానికి ముందు ఏటా రాజగోపురం, విమాన గోపురాలు, కోటిలింగాల సముదాయంతోపాటు ఆలయాన్ని ఫైరింజన్‌తో శుభ్రపరుస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు

– వేములవాడ టౌన్, ఫిబ్రవరి 10

ఆలయ గోపురాలు, లోపలి భాగాలను శుభ్రం చేస్తున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 10: సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ శని వారం ఒక ప్రకటనలో సూచించారు. వారం రోజుల్లో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను వెల్లడించి, అవగాహన కల్పించారు. లోన్‌యాప్, లాటరీ, పార్ట్‌టైమ్ జా బ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో మెసేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలో పూర్తిగా వ్యక్తిగత సమా చారం అందుబాటులో ఉంచవద్దని పేర్కొ న్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగిపొందే అవకాశం ఉంటుందన్నారు.

12న మార్కండేయ ఉత్సవాలు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10: సిరిసిల్ల పట్టణంలో ఈ నెల 12న శ్రీ శివభక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. ఈ మేర కు శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కండేయ జయం తి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆమె ఆవిష్కరించి, మాట్లాడారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. మార్కండేయ స్వామి ఆలయంలో హోమంతోపాటు సాయంత్రం పట్టణంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. పట్టణ ప్రజలు, పద్మశాలీ కులబాంధవు లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు గాజుల బాలయ్య, పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు మండల సత్యం, నాయకులు కామునివనిత, బొల్లి రామ్మోహన్, యెల్ల లక్ష్మీనారాయణ, గుజ్జె తార, మోర రవి, రాపెల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దుప్పిల మృతి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 10: అల్మాస్‌పూర్ శివారులో కుక్కలు దాడి చేయడంతో రెండు దుప్పిలు మృతి చెందాయి. దప్పిలపై కుక్కలు దాడి చేశాయని స్థానికుల సమాచారం అందించగా, ఎఫ్ఎస్‌వో రంజిత్, పద్మలత ఘటనా స్థలికి చేరుకున్నారు. అప్పటికే ఒక దుప్పి మృతి చెందగా, మరోదానికి చికిత్స చేయించినప్పటికీ పరిస్థితి విషమించి చనిపోయింది. దీంత రెండు దుప్పిలను దహనం చేశారు.

ఆర్థిక సాయం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 10: కోనాయపల్లిలో వేదిరె గణేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా, వేములవాడ మై చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు ₹10వేలు అందించారు. ఇక్కడ సభ్యులు మధుమహేశ్, రవికుమార్, రవీందర్, తాళ్లపల్లి ప్రశాంత్, పొలాస రాజేందర్, నటరాజు, రాజు, మనోహర్, సత్తయ్య, భూమరాజు, ఆంజనేయులుగౌడ్ ఉన్నారు.

అనుమానితుల సమాచారమివ్వండి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 10: గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే డయల్ 100 నంబర్‌కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ దాస సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నాలుగు రోజుల క్రితం తంగళ్లపల్లి, కోనరావుపేట మండల కేంద్రాల్లో ఇతర రాష్ట్రాల దొంగలముఠా చోరీలకు పాల్పడుతున్నదని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగకముందే ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 10: చీకోడులో కాకతీయుల కాలంలో నిర్మించిన స్వయంవ్యక్త లక్ష్మీనరసింహా స్వామివారి బ్రహ్మోత్సవాలను మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవదేవుడి కల్యాణోత్సవంతో ప్రారంభమైన వేడుకలు శనివారంతో నేత్రపర్వంగా ముగిశాయి.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థలో రెండేండ్ల కాలవ్యవధితో డిప్యుటేషన్‌పై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పదేండ్ల సర్వీసు పూర్తి చేసుకున్న అర్హత గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం ఈ నెల 11 నుంచి 17 వరకు వెబ్‌సైట్ (https://school edu. telangana.gov.in/ISMS) ను సందర్శించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణకు..

తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్) ఆధ్వర్యంలో లైట్‌మోటర్ వెహికల్ (ఎల్ఎంవీ), హెవీ మోటర్ వెహికిల్ (హెచ్ఎంవీ) లో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టైడ్స్ ప్రిన్సిపాల్ రాఘవన్ శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, ఎంప్లాయిమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత శిక్షణ తంగళ్లపల్లి మండలం మండెపల్లి టైడ్స్‌లో ఉంటుందన్నారు. వివరాల కోసం సెల్‌నంబర్‌ను (89854-31720) సంప్రదించాలని టైడ్స్ ప్రిన్సిపాల్ రాఘవన్ సూచించారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 10: ఇన్‌స్పైర్ మానక్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాలని డీఈవో రమేశ్‌కుమార్ ఆకాంక్షించారు. గత శుక్రవారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో ఎంపిక చేసిన ప్రాజెక్టు వివరాలను శనివారం విడుదల చేశారు. ప్రతిభ చూపిన ఏడు ప్రాజెక్టులను ఈ నెల చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ డీఎస్‌వో దేవయ్య ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ మందాటి దీప, W/o రవి, R/o. దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క మొత్తం విస్తీర్ణం 314.60 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 521/2/1/1/1, దుమాల గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర చటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గూడూరి నిఖిత, W/o విఠల్, R/o. శివంగలపల్లె గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబరు 72 లోని కొంత భాగం, దీని యొక్క విస్తీర్ణం 133.33 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 861, అంబికనగర్/లలితనగర్, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- అధికారులతో సమీక్షా సమావేశం

లింగన్నపేట పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని ప్రశంసిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: ఓటరు జాబితా పక్కాగా ఉండాలని కలెక్టర్ అనురాగ్ అధికారులకు సూచించారు. ఓటరు జాబితా సవరణలు, మీ సేవలో అప్లికేషన్ల పెండింగ్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూముల వివరాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్ నుంచి శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో డుప్లికేట్, పుట్టిన తేదీ తప్పుగాపడిన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఫామ్-7 తీసుకొని సవరణలు చేయాలన్నారు. వాటిని ఆన్‌లైన్‌లో ఈనెల 15 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కులం, ఆదాయం, ఇతర సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయవద్దని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై నివేదిక ఇవ్వాలని సూచించారు. కోర్టు కేసుల విషయమై ముస్తాబాద్ తహసీల్దార్ సమాచారం ఇవ్వకపోవడంతో మందలించారు. పూర్తి వివరాలతో తనను కలువాలన్నారు. అనంతరం ప్రభుత్వ భూముల వివరాల సేకరణపై ఆరా తీశారు. వీర్నపల్లి మండలంలో ప్రభుత్వ వివరాలు అందించిన తహసీల్దార్‌ను అభినందించారు. వీసీలో అదనపు కలెక్టర్ గౌతమి, ఎస్డీసీ గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

లింగన్నపేట పీహెచ్‌సీ సిబ్బందికి ప్రశంసలు

గంభీరావుపేట మండలం లింగన్నపేట ఆరోగ్య కేంద్రం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ పొందగా, ఇదే స్ఫూర్తితో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో శనివారం కలెక్టరేట్‌లో లింగన్నపేట పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుమైన వైద్య సేవలందించాలని సూచించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డా రజిత, వైద్యులు శ్రీరాములు, నయీమా, ఉమ, సాగర్, లింగన్నపేట మెడికల్ ఆఫీసర్ డా వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్వామివారి కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్న అర్చకులు, వేడుకను తిలకించేందుకు అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్

జనసంద్రం.. జిల్లెల్ల రామునిబండ తీరం

- వైభవంగా సీతారాముల కల్యాణమహోత్సవం
- జాతరకు భారీగా తరలివచ్చిన భక్తజనం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 10: తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని రామునిబండ భక్త జనసంద్రంలా మారింది. ఈ మేరకు శనివారం రామునిబండపై శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో రథోత్సవం కనుల పండుగగా జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ కల్యాణోత్సవ కమిటీ చైర్మన్ దుబ్బా క రమేశ్, మాజీ సర్పంచ్ మాట్ల మధు, నేరెళ్ల పీఏసీఎస్ చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, నాయకులు కొమ్మెటి రాజిరెడ్డి, ఆసరి బాలరాజు యాదవ్, పూసపల్లి సరస్వతి, రామచంద్రం, సతీశ్, అబ్బాడి అనిల్‌రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. అలాగే స్వామివారి కల్యాణోత్సవంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్‌కుమార్, జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, పుర్మాణి రాంలింగారెడ్డి హాజరై పూజలు చేశారు.

బొద్దుల గంగయ్య

నక్క శ్రీనివాస్

పలువురు అధికారుల బదిలీ

కలెక్టరేట్, ఫిబ్రవరి 10: సిరిసిల్ల భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బీ గంగయ్య, సిరిసిల్ల డీఆర్డీవో నక్క శ్రీనివాస్‌ను బదిలీ చేస్తూ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మిని స్ట్రేషన్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల భూసేకరణ ఎస్‌డీసీ గంగయ్య నిర్మల్ భూసేకరణ ఎస్‌డీసీగా, అలాగే డీఆర్డీవో నక్క శ్రీనివాస్ మెట్‌పల్లి ఆర్డీవోగా నియామకమయ్యారు. కాగా సిరిసిల్ల నూతన భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఆర్‌వీ రాధాబాయిని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే సిరిసిల్ల కలెక్టరేట్ పర్యవేక్షకుడు రమేశ్‌ను కరీంనగర్ జిల్లాకు, జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ ఎంఏ ఫారూక్‌ను జిల్లాకు కేటాయించారు.

గ్రూప్-4 ఫలితాల్లో సత్తా

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 10: గ్రూప్-4 పరీక్షా ఫలితాల్లో పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కరివెద నిఖిల్‌రెడ్డి సత్తా చాటాడు. జిల్లాలో నాలుగో ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 142వ ర్యాంకు సాధించ